# COVID-19 Survey Conducted in Dravidian University - Adopted Villages

## ద్రావిడ విశ్వవిద్యాలయ దత్తత గ్రామాల్లో కోవిడ్–19పై అవగాహన సర్వేలు

తేది: 14.07.2020

యుజిసి, న్యూఢిల్లీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సూచనల మేరకు ద్రావిడ విశ్వవిద్యాలయం దత్తత గ్రామాల్లో కోవిడ్–19పై అవగాహన సర్వేలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా విశ్వవిద్యాలయ సర్వే బృందం మంగళవారం కోటచెంబగిరి గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో గ్రామస్థుల నుండి కోవిడ్–19పై వారికి గల అవగాహన స్థాయిలను పరిశీలించడమే కాక, ఉద్యోగ, ఆహార భద్రత, కుటుంబ భద్రత, విద్య, భౌతిక మరియు మానసిక ఆరోగ్యాలు మొదలైన అంశాలలో గ్రామస్థులు ఎలాంటి సవాళ్ళను ఎదుర్కొంటున్నారు, వాటిని అధిగమించడానికి ఏ విధమైన వ్యూహాలు / మార్గాలను అనుసరిస్తున్నారనే సమాచారాన్ని సేకరించారు. సమాచారం అందించిన వారికి మాస్కులను పంచిపెట్టి, వాటి ప్రాధాన్యతను కూడా తెలియజేశారు. ఈ సర్వే ద్వారా కరోనా వైరస్‌కు సంబంధించిన ఎన్నో తెలియని విషయాలు ముఖాముఖి మాట్లాడటం ద్వారా తెలుసుకున్నామని, అనేక సందేహాలను నివృత్తి చేసుకున్నామని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరిశోధనా బృందం సభ్యులు డా.సరస్వతి, డా.ప్రసాద్ నాయక్, డా.మారియప్పన్, డా.కిషోర్, డా.శైలమ్మ మరియు యు.బి.ఎ కోఆర్డినేటర్ డా.యశోద తదితరులు పాల్గొన్నారు.



